# రబీ సీజన్ సన్న వడ్లను రా రైస్‌గా ఇవ్వలేం

- తేల్చి చెప్పిన జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ - రైస్ మిల్లర్లపై ప్రభుత్వం ఒత్తిడి
- మిల్లర్ల సమస్యలపై జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు
- రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్



2




# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

మంగళవారం 29-04-2025 పేజీలు : 6




# భూ భారతి చట్టం రైతులకు చుట్టం..

ఎల్కతుర్తి ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)

భూ భారతి చట్టం దేశానికే రోల్ మోడల్ అవుతుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఎల్కతుర్తి లోని ఓ ప్రైవేట్ అతిధి గృహంలో సోమవారం భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సామాన్యు కోరిక మేరకు అంబేద్కర్ జయంతి రోజున చట్టాన్ని తీసుకువచ్చామని మంత్రి గుర్తు చేశారు.

మిగతా 5లో...

- రాష్ట్ర రవాణా శాఖ బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




5

## పార్టీ సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశం

పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి




## రజతోత్సవ సభతో ప్రభుత్వ పతనం ప్రారంభం

స్వచ్ఛందంగా సభ నిర్వహణకు

స్థలం ఇచ్చిన రైతులకు కృతజ్ఞతలు...

పోలీసులు బాధ్యతలు

నిర్వర్తించకపోవడం దారుణం...

అడుగడుగునా ఆర్టీఓల తనిఖీలతో

వాహనదారుల ఇబ్బందులు..

కాంగ్రెస్ నాయకులకు గుణపాఠం తప్పదు...

ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి

హనుమకొండ జిల్లా ప్రతినిధి:
ఏప్రిల్ 28, ప్రజా జ్యోతి.

బిఆర్ఎస్ రజతోత్సవ సభతో కాంగ్రెస్ ప్రభుత్వం పతనం ప్రారంభమైందని రజతోత్సవ సభ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డిలు అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.

మిగతా 6లో...

## భూ భారతి చట్టం ద్వారా భూముల

# సమస్యలకు శాశ్వత పరిష్కారం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి)**
భూభారతి చట్టం ద్వారా భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం ఉంటుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం మహాదేవపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి నూతన రెవెన్యూ చట్టం అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి నూతన రెవెన్యూ చట్టం ధరణి చట్టంలోని వ్యత్యాసాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. భూ సమస్యలు పరిష్కారానికి అవసరమైన ధరణి స్థానంలో నూతన చట్టం తెచ్చేందుకు ప్రభుత్వం అన్ని జిల్లాలలో రైతులు, మేధావులు, ప్రజల సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకుని పటిష్టమైన చట్టాన్ని అమల్లోకి తెచ్చినట్లు తెలిపారు. చట్టంపై ప్రజలకు అవగాహన కల్పనకు రాష్ట్ర వ్యాప్తంగా 4 జిల్లాలలో 4 మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ప్రజల నుండి సలహాలు, సూచనలు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. అలాగే మన జిల్లాలోని 12 మండలాల్లో భూ భారతి చట్టం అవగహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వచ్చే నెలలో మన జిల్లాలోని ఒక మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి రైతు సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ధరణిలో ఏదేని పొరపాటు జరిగితే సరిచేసేందుకు అవకాశం లేదని సివిల్ కోర్టు కు వెళ్లాల్సి వచ్చేదని, ప్రజలు చాలా ఇబ్బం దులు పడ్డారని తెలిపారు. ఈ చట్టంపై ప్రజలు సమగ్రమైన అవగహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. అంతకు ముందు భూ భారతి చట్టంపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆటా పాటలు ద్వారా అవగాహన కల్పించారు. ఈ అవగాహన సదస్సులో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసీల్దార్ ప్రహ్లాద్ రాథోడ్, ఎంపిడిఓ వెంకటేశ్వర్లు, వ్యవసాయ అధికారి శ్రీ పాల్, నాయబ్ తహసీల్దార్ కృష్ణ, పిఏసిఎస్ చైర్మన్ తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# రబీ సీజన్ సన్న వడ్లను రా రైస్‌గా ఇవ్వలేం

- తేల్చి చెప్పిన జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ - రైస్ మిల్లర్లపై ప్రభుత్వం ఒత్తిడి
- మిల్లర్ల సమస్యలపై జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు
- రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
రబీ సీజన్ సన్న వడ్లను రా రైస్ గా ఇవ్వలేమని ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ తేల్చి చెప్పింది. రైస్ మిల్లర్లపై ప్రభుత్వం ఒత్తిడి తీసుకు వస్తుందని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ తెలిపారు. ఈమేరకు రైస్ మిల్లర్ల సమస్యలపై సోమవారం జిల్లా కలెక్టర్ కు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రబీ సీజన్ కు సంబంధించిన ధాన్యం నుండి కేవలం ఎప్పుడైనా బాయిల్డ్ బియ్యం మాత్రమే ఇచ్చే వాళ్ళం..కానీ ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పేద ప్రజలకు ఇవ్వాలనే మంచి ఉద్దేశంతో రబీ సీజన్ లో వచ్చే సన్న ధాన్యం నుండి రా రైస్ ఇవ్వాలని మిల్లర్లకు నిబంధనలు పెట్టింది. కానీ ఈ సీజన్ లో ఇక్కడ పండించే ప్రతి రైతు వడ్లు బాయిల్డ్ బియ్యం మాత్రమే అవుతాయి. రా రైస్ కావని ప్రతి ఒక్కరికి తెలుసని అన్నారు. అయినా సివిల్ సప్లై అధికారులు మిల్లర్లపై ఒత్తిడి చేసి దిగుమతి చేసుకొని రా రైస్ పెట్టాల్సిందేనని ఇబ్బందులకు గురిచేస్తున్న క్రమంలో ములుగు జిల్లా కలెక్టర్ ను గ్రీవెన్స్ సెల్ లో కలిసి జిల్లాలో ఉన్నటువంటి ప్రతి ఒక్క రైస్ మిల్లర్ వచ్చి రబీ సీజన్ లో వచ్చే దాన్యం నుండి రా రైస్ బియ్యం ఇవ్వలేమని, అధికారుల ఒత్తిడి మేరకు ధాన్యం దించుకుంటే పూర్తిగా దివాలా తీసే పరిస్థితి ఉందని వినతి పత్రాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాదం ప్రవీణ్, కార్యదర్శి సహోదర్ రెడ్డి, కోశాధికారి ఎలగందుల మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్, ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, అక్కల రఘోత్తం, సహాయకార్యదర్శి దేగల భద్రయ్య, వివిఎన్ రెడ్డి, జిల్లాలోని సీనియర్ రైస్ మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన సహకార సంస్థలో మాయాజాలం

- పర్సంటేజీలుగా జిసిసి మేనేజర్ పనితీరు - అభివృద్ధి చేయాల్సిన అధికారే నిర్లక్ష్య ధోరణి
- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ మాట్లాడుతూ గిరిజన సహకార సంస్థ అవినీతి పాలవుతుందని గిరిజన సహకార సంస్థ ఇంచార్జ్ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్నటువంటి మేనేజర్ డెలివరీ బాయ్స్ నుండి అక్రమంగా ముక్కు పిండి అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారని అదే కాకుండా తమ ఇష్టం వచ్చిన వారికి సెపరేట్ రూట్ వేస్తూ మిగతా సిబ్బందిని ఇబ్బంది పెట్టడమే కాకుండా సివిల్ సప్లై సంబంధించిన సన్న బియ్యం లో కూడా అక్రమంగా కమిషన్లకు పాల్పడుతున్నాడనీ సంక్షేమ హాస్టల్ లో పంపిణీ చేసే నిత్య సరుకులో కూడా తన వాటా ఉందని వాపోయారు .గిరిజన సహకార సంస్థలు అభివృద్ధి చేయాల్సిన అధికారి యదేచ్చగా సహకార సంస్థని కుంటుపడేలా చేస్తున్నారని ఇప్పటికైనా ఉన్నతాధికారులు గిరిజన సంస్థలో జరిగే అక్రమాలపై చర్యలు తీసుకొని సంస్థను కాపాడాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బెల్లంపల్లి సురేష్ మాదిగ డిమాండ్ చేశారు.

# కాశ్మీర్ మృతులకు నివాళి

### కొవ్వత్తులతో ర్యాలీ నిర్వహించిన వినాయక కాలనీ ప్రజలు




**వరంగల్ సిటీ, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి):**
నగరంలోని 43వ డివిజన్ నందు నాయుడు పెట్రోల్ పంపు శ్రీ వినాయక కాలనీ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో కాలనీ అధ్యక్షుడు పోలుసాని సుభాష్ రావు అధ్యక్షతన ఆదివారం రాత్రి కాశ్మీర్ పహల్గాం మృతులకు సంఘీభావంగా కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ రావు మాట్లాడుతూ పర్యాటకులపై తీవ్రవాదులు దాడి చేసి చంపడం హేయమైన చర్య అని అన్నారు. దాడికి పాల్పడిన తీవ్రవాదులను కఠినం గా శిక్షించాలని కాలనీవాసులు కోరారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున కాలనీలోనే యువకులు, మహిళలు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలివచ్చిన అందరికి కృతజ్ఞతలు

### కార్మికశాఖ మండల అధ్యక్షులు నేరెళ్ల రామకృష్ణగౌడ్

**టేకుమట్ల ఏప్రిల్ 28 ప్రజాజ్యోతి న్యూస్**



ఆదివారం చలో వరంగల్ ఎల్కతుర్తి లో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ 25 రజతోత్సవ మహాసభ కు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేసిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ప్రజా ప్రతినిధులకు ప్రజల కు యువత కు అభిమానులందరికీ బిఆర్ఎస్ కార్మికశాఖ మండల అధ్యక్షులు నేరెళ్ల రామకృష్ణ గౌడ్ పేరు పేరున హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## గుంజేడు ముసలమ్మను దర్శించుకున్న శివసాంబరాజు(గురూజీ)

**వరంగల్,ఏప్రిల్ 28(ప్రజాజ్యోతి):**



గుంజేడులో కొలువై ఉన్న శ్రీ ముసలమ్మ తల్లిని శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం మేడపల్లి(రాంపూర్), నల్లబెల్లి మండలం నల్లబెల్లి,శ్రీ శివశక్తి పీఠం చారిటబుల్ ఫౌండేషన్ ట్రస్ట్ చైర్మన్,శ్రీ శివ సాంబరాజు గురూజీ( యాదవ పాదాచార్య, శివలింగ మఠం)ఆదివారం రోజున ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుభిక్షంగా ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో శ్రీ శివశక్తి పీఠం శివ సామ్రాజ్ యాదవ పాదాచార్య ముసలమ్మ గుడిలో ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. అనంతరం ముసలమ్మ గుడి పూజారి తోలం నవీన్ తో మాట్లాడి తోలం వంశస్థుల కులదైవమైన శ్రీ శ్రీ ముసలమ్మ విశేషాలను అమ్మవారి మహిమల గురించి మాట్లాడడం జరిగింది. అమ్మ వారిని దర్శించుకున్న వాళ్లకి వృత్తి ఉద్యోగము పంటలు అనుకూలంగా జరుగుతాయని తోలం వంశస్తుల పూజారైన నవీన్ అమ్మవారి మహిమల గురించి శివ సాంబరాజు గురూజీకి వివరించడం జరిగింది

# కేసిఆర్ స్పీచ్ లో పస లేనప్పుడు మీకెందుకు ఉలిక్కిపాటు మంత్రి సీతమ్మా..

- కేసిఆర్‌ను విమర్శించే స్థాయి మంత్రి సీతమ్మకు లేదు..
- ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరు
- రజతోత్సవ సభ చూసి మంత్రులు మతిభ్రమించి మాట్లాడుతున్నారు
- సీతమ్మ నువ్వు ఏమి అభివృద్ధి చేశావో నియోజకవర్గ ప్రజలకు తెలుసు
- బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):**
కేసిఆర్ స్పీచ్ లో పస లేనప్పుడు మంత్రి సీతమ్మకు ఉలిక్కిపాటు ఎందుకని,బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ చూసి మంత్రులు మతిభ్రమించి మాట్లాడుతున్నారని బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి, మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా కార్యాలయంలో సోమవారం ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ ములుగు నియోజకవర్గ ఇంచార్జి,మాజీ జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఎల్కతుర్తిలో జరిగిన కేసిఆర్ స్పీచ్ లో పసలేనప్పుడు ఉలికిపాటు ఎందుకు సీతమ్మ, పసలేనిదని కేసీఆర్ స్పీచ్ లో కాదు..మీ కాంగ్రెస్ ప్రభుత్వంలో పసలేదని అన్నారు.రైతు రుణమాఫీ ఏమైందని,రైతు బరోసా ఏమైందని,మహిళలకు 2500 రూపాయలు ఏమయ్యాయి. మంత్రి సీతమ్మ అని ప్రశ్నించారు. ఇవేం గుర్తుకులేకుండా మాట్లాడడం మీ విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరు బిఆర్ఎస్ పార్టీ ఫ్రీ బస్సు పథకానికి వ్యతిరేకం కాదు. మీ సానుభూతి రాజకీయాలు చేయకు.ఫ్రీ బస్ పథకం అమలులో మహిళలకు ఎదురవుతున్న ఇబ్బందుల గురించి బిఆర్ఎస్ పార్టీ మాట్లాడుతుందే తప్పా.. మరొకటి కాదని అన్నారు. అధికారంలోకి వచ్చాక సీతమ్మ



పెద్దపెద్ద కార్ల కాన్వాయ్ లో ప్రయాణిస్తే ఏం తెలుస్తుంది, బస్సులను పెంచి ఉచిత బస్సు పథకం అమలు చేయాలని సూచించారు.మహిళల సమస్యల గురించి ఎప్పుడైనా చర్చించావా..? ములుగు నియోజకవర్గంలో మేము పనులు చేస్తే మీరు శంకుస్థాపనలు చేయడం తప్ప మీరు చేసిందేమి లేదని విమర్శించారు.ఈ కార్యక్రమంలో బిసి సెల్ జిల్లా అధ్యక్షుడు రాసమల్ల సురేందర్,మాజీ ఆత్మచైర్మన్ దుర్గం రమణయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుతోట చంద్రమౌళి,టౌన్ ప్రెసిడెంట్ చెన్న విజయ్,గొర్రె సమ్మయ్య,బైకాని సాగర్, మెరుగు సంతోష్,ఇర్ప విజయ,పుర్రి స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లకు వెరిఫికేషన్ త్వరగా పూర్తి చేయాలి

## అర్హుల జాబితా ప్రదర్శనకు సిద్ధం చేయాలి



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**
ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు వెరిఫికేషన్ ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ దివాకర అన్నారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు నియమితులైన మండల స్థాయి వెరిఫికేషన్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెరిఫికేషన్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రతి మండలంలో నలుగురు అధికారులను వెరిఫికేషన్ ఆఫీసర్లుగా నియమించడం జరిగిందన్నారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు ఇప్పటివరకు ఇందిరమ్మ కమిటీ సభ్యులతోపాటు ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు పరిశీలించారని, ఇప్పుడు మండలస్థాయిలో వెరిఫికేషన్ ఆఫీసర్లు పరిశీలిస్తారని అన్నారు. పంచాయతీ కార్యదర్శులు సమర్పించిన వివరాలు రాష్ట్రస్థాయిలో పరిశీలనలో ఉన్నాయన్నారు. మూడు కేటగిరీల లిస్టులను ఇందిరమ్మ కమిటీ సభ్యులు, అధికారులు అర్హుల జాబితాను పరిశీలిస్తారని అన్నారు.వారి వివరాలను నమోదు చేయాలన్నారు.ఈ పథకానికి రేషన్ కార్డు తప్పనిసరి కాదని,దీనిపై ప్రభుత్వ మార్గదర్శకాలు ఇంకా రాలేదన్నారు. లబ్ధిదారులు బీపీఎల్ అయి ఉంటే చాలునని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో వెరిఫికేషన్ అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు వెరిఫికేషన్ లిస్టు లో ఉన్న వాటి వివరాలను నమోదు చేయాలన్నారు. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే రిమార్క్స్ కాలమ్ లో నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు ఏవైన సందేహాలు ఉన్నట్లయితే ఎంపీడీవో, హౌసింగ్ పీడీల ద్వారా అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. వెరిఫికేషన్ కోసం క్షేత్రస్థాయికి వెళ్ళినప్పుడు చుట్టుపక్కల వారిని కూడా అర్హులా కాదా అనేది విచారించాలని, వివరాలు అన్నీ కూడా సరిగా నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ లో ఎలాంటి తప్పులు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియను అధికారులు ప్రభుత్వ మార్గ నిర్దేశాల ప్రకారం నిబద్ధతతో చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అర్హులైన అత్యంత నిరుపేదలు, అసలు ఇల్లు లేని వారిని ఎంపిక చేయాలన్నారు. ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అన్నారు. వచ్చిన దరఖాస్తులను మూడు కీటగిరిలు (లిస్టులు)గా విభజించడం జరిగిందన్నారు. ఇందులో ఎల్-1 కేటగిరిలో ఇంటి స్థలం ఉన్న వారిని, ఎల్-2 కేటగిరిలో ఇంటి స్థలం, ఇల్లు లేని వారు, ఎల్-3 కేటగిరిలో అర్హతలు లేనివారిగా విభజించినట్లు పేర్కొన్నారు. దరఖాస్తుదారుల అర్హతలు పరిశీలించి ఇందిరమ్మ ఇండ్లు పథకానికి తుది జాబితాను ఎంపిక ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తైన అనంతరం అర్హుల జాబితాను గ్రామ పంచాయతీలలో ప్రదర్శించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అత్యంత నిరుపేదలను మొదటి దశలో ఎంపిక చేయాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్లు పథకానికి లబ్ధిదారు ఎంపిక ప్రక్రియలో భాగంగా వెరిఫికేషన్ ను సంబంధిత అధికారులు పారదర్శకంగా నిర్వహించాలన్నారు.ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ పిడి సూర్య నారాయణ,ఏపిడి వెంకట నారాయణ,ఎంపీడీఓలు, ఎంపిఓలు,గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులు,గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఈడిఎం దేవేందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఊర చెరువు భూములను కాపాడాలి

## ప్రజావాణిలో ధర్మరావుపేట గ్రామస్తుల ఫిర్యాదు



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 28**
ధర్మారావుపేట ఊరచెరువు శిఖం భూమి కబ్జాకు గురైందని చెరువు భూములను కాపాడాలని సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ధర్మరావుపేట గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. వ్యవసాయ సాగుభూమిగా చిత్రికరిస్తూకొందరు దళారులు అధికారులు నాయకులు సింగరేణి ఓ సి త్రి భూ సేకరణ ఎంజాయిమెంట్ నమోదు చేసి డబ్బులు తీసుకునేలా ఒప్పందం చేసుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆర్ డి ఓ సింగరేణి జీ యం వేరు వేరుగా వినతి పత్రాలు అందజేసినట్లు తెలిపారు చెరువు భూములకు హద్దులు ఏర్పాటు చేసి భూములను రక్షించాలని విజ్ఞప్తి చేశారు.

# మాటల గారడి తెలంగాణ ఉద్యమకారులను మోసం చేసిన కేసీఆర్

- ప్రజల సంక్షేమ అభివృద్ధికి కట్టుబడిన కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం
- కాంగ్రెస్ పార్టీ నాయకులు మొలుగురు యాకయ్య గౌడ్



**పాలకుర్తి ఏప్రిల్ 28/ ప్రజాజ్యోతి**
మాటల గారడీతో తెలంగాణ ప్రజలను మోసం చేసిన ఘనుడు బిఆర్ఎస్ వజ్రోత్సవ సభలో తెలంగాణ కోసం ఉద్యమించిన ఉద్యమకారులు ప్రొఫెసర్ జయశంకర్ ను, మలిదశ తొలి అమరుడు శ్రీకాంత్ చారిని విస్మరించడం బిఆర్ఎస్ పార్టీ పతనానికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ నాయకులు మొలుగూరి యాకయ్య గౌడ్ తెలిపారు.సోమవారం మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమ నాయకులు నల్ల మాస రమేష్ గౌడ్ తో వారు మాట్లాడుతూ హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి లో ఆదివారం నిర్వహించిన సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి జీర్ణించుకోలేక కేసీఆర్ తప్పుడు ఆరోపణలు చేశారని విమర్శించారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కుటుంబ పాలనతో దివాలా తీయించిన కెసిఆర్అని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక స్థితి మెరుగుపడిందని అనేక సంక్షేమ పథకాలు ఉచిత బస్సు ప్రయాణం, రైతు రుణమాఫీ, పేద ప్రజలకు సన్న బియ్యం అనేక సంక్షేమ పథకాలను ప్రజల అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. రాష్ట్ర ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా కెసిఆర్ మాట్లాడడం అవివేకానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సంగి ఎంకన్న యాదవ్, అనుముల అంజి రావు, నారగోని ఎల్లయ్య గౌడ్ తదితరలు పాల్గొన్నారు.

# పేరు పేరున కృతజ్ఞతలు : చల్లా ధర్మారెడ్డి..

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 28, ప్రజా జ్యోతి**



నిన్న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేసిన పార్టీ శ్రేణులకు, ప్రజలకు,యువతకు పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పేరుపేరున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సభ విజయవంతం చేయడంలో భాగస్వాములైన బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలి



**నెక్కొండ ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)**
నెక్కొండ గ్రామపంచాయతీలో 20 సంవత్సరాలుగా పంప్ ఆపరేటర్ గా పనిచేస్తున్న కందిక యాకయ్య తండ్రి ముత్తయ్య (60)అనారోగ్యం కారణాల రీత్యా చనిపోవడం జరిగింది ఇతనికి ఇద్దరు కుమారులు ఒక కూతురు కలరు భార్య చనిపోయి పది సంవత్సరాలు పూర్తయింది. నిరుపేద దళితకుటుంబం గ్రామంలో మంచినీటి సరఫరాలో అనునిత్యం పనిచేసి ప్రజలమన్ననలను పొందడం జరిగింది విధి నిర్వహణలో సక్రమంగా పనిచేసిన మంచి వ్యక్తి చనిపోయిన సందర్భంగా పంచాయతీ కార్యదర్శి దయ్యాల సదానందం మరియు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చాగంటి వెంకటయ్య వారి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి వారి కుటుంబానికి సంతాపం ప్రకటించడం జరిగినది అనంతరం దహన సంస్కారాల నిమిత్తం పదివేల రూపాయలు పంచాయతీ కార్యదర్శి చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగినది చాగంటి వెంకటయ్య మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు గత ప్రభుత్వం తీసుకొచ్చిన 51 జీవో అనుసరించి మల్టీపర్పస్ వర్కర్ విధానం వల్ల ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని కట్టు బానిసల్లా పనిచేయాలని పని గంటలు లేకుండా ఉద్యోగ భద్రత లేకుండా చట్ట బద్ధమైన సౌకర్యాలు ఏమీ లేవని కార్మికులకు చనిపోతే ఆ కుటుంబం దిక్కుతోచకుండా అనాధలు అవుతున్నారని గత 45 సంవత్స రాలుగా పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులను జీవితాలు దుర్భరంగా ఉన్నాయని పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ లాంటి సౌకర్యాలు లేవని పర్మెంటు అనేది జాడే లేదని పంచాయతీ ఉద్యోగ కార్మికులు ఎక్కువ శాతం దళితులు అని వివక్షత చూపుతున్నారని అనేక ప్రభుత్వాలు వచ్చిన పోయిన ఇదే విధానాన్ని అవలంబి స్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దుచేసి పంచాయతీ కార్మికులకు పీఏ పఫ్ ఈ ఎస్ఐ ఇన్సూరెన్స్ సౌకర్యాలు అమలు చేయాలని రిటైర్మెంట్ బెనిఫిట్స్ను ప్రకటించాలని తక్షణమే ఈ రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపి రాష్ట్ర నాయకత్వం తో చర్చించి చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు.అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న కుటుంబాలను ఆదుకోవాలని కోరారు చనిపోయిన కందిక యాకయ్య కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు ఈదునూరిసాయి మండల నాయకులు మేరుగు మదార్ కందిక ప్రవీణ్. ఈదునూరి హారిష్ సింగారపు యాకయ్య సైసుపున్నం. వల్లం దాసు నాగేష్ బస్కేశీను కనకం కృష్ణ బిర్రు ప్రకాష్ మట్టికృష్ణ త దితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్, పాలియాటివ్ కేర్ ఇంటింటి సర్వే నిర్వహణ

### పాల్గొన్న జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్



**వరంగల్ సిటీ, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి):**
జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాలతో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ సోమవారం నగరంలోని సుందరయ్య నగర్, కీర్తి నగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పర్యటించారు. క్యాన్సర్ మరియు పాలియాటివ్ కేర్ ఇంటింటి సర్వేనిర్వహిస్తున్న తీరును పర్యవేక్షించారు. అనంతరము క్యాన్సర్ రావడానికి ప్రధానమైన కారణాలు శారీరక శ్రమ లేకపోవడం, అధిక బరువు ఉండడం, రక్తంలో చక్కెర స్థాయి అధికంగా ఉండడం, ఉప్పు అధికంగా ఆదే పదార్థాలు తీసుకోవడం, పండ్లు పాలను తగినంతగా తీసుకోకపోవడం, పొగాకు వాడడం ,మద్యం సేవించడం, రేడియేషన్కు గురికావడం, పర్యావరణ కాలుష్య కాలుష్యం కూడా దారితీస్తుందని తెలిపినారు. క్యాన్సర్ లక్షణాలు అజీర్ణము, గుండెలో మంట ,రాత్రిళ్ళు ఎక్కువ చెమట పట్టడం, గొంతు ముక్కు నుండి రక్తం కారడం, దగ్గు మానకుండా రావడం ,ఊపిరి ఆడక పోవడం, ఆకలి మందగించడం ,బరువు తగ్గడం , మింగడంలో ఇబ్బంది ఉండడం ,మూత్రంలో మలవిసర్జనలో రక్తం పడడం, నోటి లోపల తెలుపు ,ఎరుపు బొబ్బలు రావడం ,శరీరంలో కనితలు ఏర్పడడం, రొమ్ము చనుమొనల్లో, చర్మంలో మార్పులు రావడం మొదలగునవి ఉంటాయని వివరించడం జరిగినది. క్యాన్సర్ సాధారణంగా నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, ఊపిరితిత్తులు క్యాన్సర్ మొదలగునవి వస్తాయని తెలిపినారు. ప్రజలు పై లక్షణాలు ఏమైనా ఉంటే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందితో సహకరించి ఉచితంగా పరీక్షలు చేయించుకొని తగిన చికిత్సలు తీసుకోవాలని కోరినారు. దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతూ ఇంటి నుండి కదలలేని రోగులకు ఇంటి వద్దనే పాలియాటివ్ కేర్ ద్వారా చికిత్సలు అందిస్తున్నారని తెలిపినారు. మరియు ఎండాకాలంలో వచ్చు సాధారణ ఆరోగ్య సమస్యలు హీట్ స్ట్రోక్, నీళ్ల విరేచనాలు, బంక విరోచనాలు, చర్మవ్యాధులు మొదలగు వాటిపై తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించడం జరిగినది .ప్రతి ఆరోగ్య మందిరంలో ఓ ఆర్ ఎస్ కార్నర్ నిర్మించాలని, ప్రజలకు ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చిన తగిన చికిత్సలు చేయాలని, ఎండాకాలంలో వచ్చు సమస్యలపై అవగాహన కల్పించాలని తెలిపినారు. ప్రభుత్వము నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని ఆశా కార్యకర్త నుండి అందరూ సమన్వయంతో పనిచేసి తగిన ఫలితాలు రాబట్టిలని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ మాస్ మీడియా అధికారి అనిల్ కుమార్ ,సి ఓ వైకుంఠం, ఆశా కార్యకర్తలు నిర్మలా,విజయ మొదలగువారు పాల్గొన్నారు.

# రామదాసు భక్తమండలికి 200 కిలోల తలంబ్రాలు అందజేసిన భద్రాచలం దేవస్థానం ఈవో



**గణపురం ప్రజాజ్యోతి ఏప్రిల్ 28**
గణపురం మండలం చెల్పూర్ మేజర్ గ్రామపంచాయతీలో శ్రీ భక్త రామదాసు భజన మండలి ఎప్పటిలాగే భద్రాచలం శ్రీ సీతారాముల కళ్యాణం కొరకు కోటి కోటి తలంబ్రాలు అందజేశారు శ్రీరాముని కళ్యాణం అనంతరం భక్తులకు తలంబ్రాలు అందజేయడం ఆనవాయితీ అదే విధంగా చెల్పూర్ భక్త రామదాసు భజన మండలి కి 200 కిలోల తలంబ్రాలు ఈవో రమాదేవి గారు రామదాసు తిరుపతి కి అందజేశారు ఈ కార్యక్రమంలో ఏఈఓ శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

# డీజీపీ చేతులు మీదుగా రివార్డు అందుకున్న కానిస్టేబుల్ రాజు



**భూపాలపల్లి టౌన్, ప్రజా జ్యోతి, ఏప్రిల్ 28.**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా సీసీఎస్ విభాగంలో కానిస్టేబుల్ గా విధులు నిర్వర్తిస్తున్న ఉప్పాల రాజుకు మాదకద్రవ్యాలు నిర్మూలన లో భాగంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి శ్రీ డాక్టర్ జితేందర్ చేతుల మీదుగా రివార్డు అందుకున్నారు. అవార్డు పొందిన రాజును ఎస్పీ శ్రీ కిరణ్ ఖరే అభినందించారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**రాయపర్తి, ఏప్రిల్ 28, ప్రజాజ్యోతి**



రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు సోమవారం రాయపర్తి మండలం రాగన్న గూడెం గ్రామంలో బీఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సరికొండ యాకుబ్ రెడ్డి తండ్రి సరికొండ ముకుంద రెడ్డి అనారోగ్యంతో మరణించగా వారి పార్థివా దేహానికి నివాళ్లు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన రాయపర్తి మండల పార్టీ ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు,బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్,మాజీ ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎస్సార్ అర్ ఫౌండేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేతకుల రంగా రెడ్డి, మండల పార్టీ నాయకులు ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, కంది ప్రభాకర్, గ్రామ పార్టీ అధ్యక్షులు సరికొండ రాజి రెడ్డి, మండల యూత్ ప్రధాన కార్యదర్శి సంకినేని ఎల్లస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

### మండల పార్టీ అధ్యక్షులు భూక్యా గోపాల్ నాయక్

**చెన్నారావుపేట ఏప్రిల్28( ప్రజా జ్యోతి)**



రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్యా గోపాల్ నాయక్ అన్నారు. ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మండల పరిధిలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏ,వో గోపాల్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. సందర్భంగా గోపాల్ నాయక్ మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తూ ఆర్థిక తోడ్పాటును అందించడం జరుగుతుందన్నారు. రైతులు తాము పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడం వల్ల ప్రభుత్వం 500 ప్రోత్సాహకాన్ని పొందవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో సీఈఓ చిట్టే రవి, జిల్లా కిషన్ సెల్ ఉపాధ్యక్షుడు సాదు మధుసూదన్ రెడ్డి, మండల అధ్యక్షుడు నన్నే బోయిన రమేష్ యాదవ్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ కోరే సమ్మయ్య, కాంగ్రెస్ పార్టీ మండలం మహిళా అధ్యక్షురాలు బండి పద్మ, గ్రామ పార్టీ అధ్యక్షులు తాళ్లపల్లి నర్సయ్య, మాజీ వైస్ ఎంపీపీ కంది కృష్ణారెడ్డి, జొన్నతుల మహేందర్ రెడ్డి, మండల నాయకులు బొంత శ్రీనివాస్, చెవ్వ వెంకన్న, ఈర్య నాయక్, ముదురు కోళ్ల సాంబయ్య, పాలకవర్గ సిబ్బంది శ్రీనివాస్, సలీం, రాజు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలు బిఆర్ఎస్ పార్టీని రాజకీయ సమాధి చేయండి

### ప్రత్యామ్నయ రాజకీయ శక్తి ధర్మ సమాజ పార్టీతో కలిసి నడవండి

### హనుమకొండ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు



**ఎల్కతుర్తి ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)**
ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ధర్మ సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యదర్శి బొంకూరి రాజు మాట్లాడుతూ పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో దళితులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేకపోయారు దళిత ముఖ్యమంత్రి చేస్తానని నమ్మించి మోసం చేశారు.మూడెకరాల భూ పంపిణీ చేయడంలో విఫలమయ్యారు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని అమలు చేయకపోగా నిధులను ప్రక్క దారి పట్టించారు రాష్ట్రవ్యాప్తంగా దళిత బంధు అమలు చేయక దళితులను నిరాశపరిచారు పదేళ్లు డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం నిరుపేదలు ఎదురు చూసి మనోవేదనకు గురయ్యారు బీసీ ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ ద్వారా యువతకు స్వయం ఉపాధి కల్పించలేకపోయారు బీసీ రిజర్వేషన్స్ 33 శాతం నుండి 23 శాతానికి తగ్గించి బీసీలకు అన్యాయం చేశారు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్స్ అమలు చేసి బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు తీరని అన్యాయం చేసింది బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు బహుజన ప్రజలకు ఇంత అన్యాయం చేసిన బిఆర్ఎస్ పార్టీ ఎల్కతుర్తి కేంద్రంలో ఆ పార్టీ నిర్వహించుకున్న రజతోత్సవ సభకు బీసీ, ఎస్సీ ఎస్టీ ప్రజలను లారీలలో బస్సులలో పశువుల సంతకు తరలించినట్టుగా తరలించి శక్తి ప్రదర్శన చేసుకోవడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు బహిరంగ సభలకు మా బహుజన ప్రజలు కావాలి కానీ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి కీలక పదవుల్లో నాయకత్వానికి పాతికేళ్లలో కనీసం ఒక్కసారి కూడా బీసీ ఎస్సీ ఎస్టీ నాయకులకు ఇవ్వకపోవడాన్ని బట్టి బిఆర్ఎస్ పార్టీలో రాజకీయ ప్రజాస్వామ్యం లేదని అది కుటుంబ పార్టీ అని విమర్శించారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చేసిన ఉద్యమంలో విద్యార్థులు బహుజన ప్రజల ఆత్మ బలిదానాల పునాదుల మీద టిఆర్ఎస్ పార్టీ ప్రాణం పోసుకుంది కానీ పదేళ్ల పాలనలో కనీసం అమరుల కుటుంబాలకు తగిన న్యాయం చేయలేకపోయింది. అన్ని రంగాలలో బీసీ ఎస్సీ ఎస్టీ ప్రజలకు అన్యాయం చేసిన టిఆర్ఎస్ పార్టీ ఇప్పటి బిఆర్ఎస్ పార్టీని రాజకీయ సమాధి చేయాలని అన్నారు. బహుజన మహనీయుల ఆశయాలకు అనుగుణంగా గత కొన్ని సంవత్సరాలుగా మన ప్రజలను నిత్య చైతన్యం చేస్తున్న డాక్టర్ విశారదన్ మహరాజ్ నాయకత్వంలో బహుజన ప్రజల సమస్యలపై నిరంతరం ప్రభుత్వంపై పోరాటం చేస్తూ ప్రజాక్షేత్రంలో ఒక లక్ష కిలోమీటర్ల రథయాత్ర ప్రారంభించి అణగారిన వర్గాల ప్రజలతో మమేకమై చైతన్య పరుస్తూ బహుజన ప్రజలచే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సిద్ధాంతంతో కాన్సిరాం యుద్ధ విధానంతో నిర్మాణమై ప్రత్యామ్నాయ రాజకీయ శక్తిగా ఎదుగుతున్న ధర్మ సమాజ్ పార్టీతోనే కలిసి నడవాలని తద్వారా బహుజన ప్రజల సకల సమస్యలకు విముక్తి లభిస్తుందని ఈ సందర్భంగా బొంకూరి రాజు అన్నారు.

# పార్టీ సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశం

### పాల్గొన్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 28, ప్రజా జ్యోతి.**
హన్మకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన హన్మకొండ, వరంగల్ జిల్లాల పార్టీ సంస్థాగత, నిర్మాణ సన్నాహక సమావేశానికి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ కార్యకర్తలే పార్టీకి బలమైన పునాది అని తెలిపారు. అలాగే పార్టీ బలంగా ఉంటేనే కార్యకర్తలు బలంగా ఉంటారని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కార్యకర్తల కష్టంతోనే ఈ రోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని స్పష్టం చేశారు. నాయకులైనా, కార్యకర్తలైనా పార్టీని ఇబ్బంది పెట్టేవిధంగా వ్యవహరించకూదని సూచించారు. పార్టీ సంస్థాగత నిర్మాణంలో, కమిటీల ఏర్పాటులో పై స్థాయి నుండి కింది స్థాయికి రావడం సరైంది కాదని, గ్రామ స్థాయి నుండి పార్టీ సంస్థాగత నిర్మాణం చేపట్టాలని పేర్కొన్నారు. అప్పుడే సరైన నాయకత్వానికి అవకాశం లభిస్తుందని అన్నారు. సిఫార్సుల ద్వారా, నామినేటెడ్ గా




పదవులు ఇవ్వకుండా క్షేత్రస్థాయిలో కార్యకర్తల సమక్షంలో సమావేశాలు నిర్వహించి అర్హతను బట్టి పదవులు కేటాయించాలని తెలిపారు. కమిటీల ఏర్పాటుకు ఒక నియమావళిని రూపొందించి దానికి అనుగుణంగా కమిటీల ఏర్పాటు ఉండాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పిసిసి పరిశీలకులు, జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లు, పార్టీ సీనియర్ నాయకులు, ముఖ్య నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిష్ట మహోత్సవాన్ని విజయవంతం చేయండి

**దామెర, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి)::**
దామెర మండలంలోని ఊరుగొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో శిఖర జీర్ణోద్ధరణ సహిత సుదర్శన శిఖర కలశ ప్రతిష్ట మహోత్సవాన్ని విజయవంతం చేయాలని అర్చకులు తూపురాని శ్రీనివాసచార్యులు కోరారు. ఊరుగొండ లో దేవాలయం ప్రధాన అర్చకులు శ్రీనివాస



చార్యులు మాట్లాడుతూ.. ఈ ఉత్సవాల్లో భాగంగా మే నెల 11 నుండి 14 వరకు నాలుగు రోజులపాటు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కళ్యాణం, మహా అన్నదానం, కుంకుమ పూజ తదితర కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు అర్చకులు తెలిపారు. ఈ ప్రత్యేక పూజల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

# జై బాపు జై భీమ్ జై సంవిధాన్..

### రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో ఎమ్మెల్యే రేవూరి

**పరకాల, ఏప్రిల్ 28, ప్రజా జ్యోతి**



సోమవారం నడికూడ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ యాత్రలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం డా బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జమ్ము కశ్మీర్ పహల్గామ్‌లో అమాయకులైన పర్యాటకులపై ఉగ్రవాదుల దాడులను ఖండిస్తూ 2 నిమిషాల మౌనాన్ని పాటించారు. రాజ్యాంగ పరిరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ...పార్లమెంటు సాక్షిగా రాజ్యాంగాన్ని బిజెపి ప్రభుత్వం అవమానించిందని, రాజ్యాంగ పరిరక్షనే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. రాజ్యంగ పరిరక్షణ లో భాగంగా జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు.

# భూ భారతి చట్టం రైతు చుట్టం..

### రాష్ట్ర రవాణా శాఖ బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్..

### మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి




**ఎల్కతుర్తి ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)**
భూ భారతి చట్టం దేశానికే రోల్ మోడల్ అవుతుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తో కలిసి ఎల్కతుర్తి లోని ఓ ప్రైవేట్ అతిధి గృహంలో సోమవారం భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సామాన్యు కోరిక మేరకు అంబేద్కర్ జయంతి రోజున చట్టాన్ని తీసుకువచ్చామని మంత్రి గుర్తు చేశారు. రాబోయే రెండు మూడు రోజుల్లో రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక మండలం పైలట్ ప్రాజెక్టు ఎంపిక చేసి అమలు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి హయాంలో 2007లో గౌరవెల్లి ప్రాజెక్టును ప్రారంభిస్తే కెసిఆర్ పదేళ్ల కాలంలో దానిని పట్టించుకున్న పాపాన పోలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఒక్క ఎకరానికి కూడా సాగునీరు ఇవ్వలేదన్నారు. 431 కోట్లతో కాలువలను తవ్వించామని గుర్తు చేశారు. రైతులకు ధాన్యం డబ్బులు 48 గంటల్లోనే ఖాతాలో వేస్తున్నామని తెలిపారు. సన్న వడ్లకు బోనస్ రూ.500 చెల్లిస్తున్నామన్నారు. ధరణి కెసిఆర్ కుటుంబ చట్టమని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు విమర్శించారు. రాత్రికి రాత్రి చట్టాన్ని తెచ్చారని ఎద్దేవా చేశారు. మేధావులతో చర్చించి ఈ చట్టాన్ని రూపొందించారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. ధరణిలో పాస్బుక్ ను సవరించుకునే అవకాశం లేదని హనుమకొండ కలెక్టర్ పి. ప్రావిణ్య తెలిపారు. భూభారతిలో ఈ అంశాన్ని పొందుపరిచారని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఒడితల ప్రణయ్ బాబు, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సిద్దిపేట జిల్లా గ్రంథాలయ చైర్మన్ లింగమూర్తి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎలిగేటి ఇంద్రసేనారెడ్డి, టిపిసిసి సభ్యులు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్, ఎమ్మార్వో జగత్ సింగ్, ఎంపీడీవో విజయ్ కుమార్, సీనియర్ నాయకులు డాక్టర్ రమేష్ బాబు, గోలి రాజేశ్వరరావు, సుకినే సంతాజి, గొడిశాల అర్జున్ గౌడ్, గూడెల్లి నవీన్, ముప్పు మహేందర్, అంబల శ్రీకాంత్ (బక్కి) తదితరులు పాల్గొన్నారు.

# రజతోత్సవ సభతో ప్రభుత్వ పతనం ప్రారంభం

**స్వచ్ఛందంగా సభ నిర్వహణకు స్థలం ఇచ్చిన రైతులకు కృతజ్ఞతలు...**

**పోలీసులు బాధ్యతలు నిర్వర్తించకపోవడం దారుణం...**

**అడుగడుగునా ఆర్టీఓల తనిఖీలతో వాహనదారుల ఇబ్బందులు..**

**సభ నిర్వహణ అడ్డుకునేందుకు కుట్రలు చేసిన కాంగ్రెస్..**

**కాంగ్రెస్ నాయకులకు గుణపాఠం తప్పదు...**

**ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి**




**హనుమకొండ జిల్లా ప్రతినిధి: ఏప్రిల్ 28, ప్రజా జ్యోతి.**

బిఆర్ఎస్ రజతోత్సవ సభతో కాంగ్రెస్ ప్రభుత్వం పతనం ప్రారంభమైందని రజతోత్సవ సభ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు దాస్యం వినయ్ భాస్కర్, పెద్ది సుదర్శన్ రెడ్డిలు అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ ప్రజల కలలను నిజం చేసిన వ్యక్తి బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పదేళ్ల పాలనలో దేశంలోనే రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్ర గ్రామీణ అభివృద్ధి చేసిన కెసిఆర్ ను చూడాలని హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఆదివారం జరిగిన బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకల సభకు లక్షలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి బిఆర్ఎస్ తోనే జరిగిందని ,మన పార్టీ అధినేత కేసిఆర్ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టని అనేక సంక్షేమలను తీసుకువచ్చి రాష్ట్రా ప్రజలను అభివృద్ధి చేశాడని అన్నారు. ఈ సభకు ప్రజల స్వచ్ఛందంగా వచ్చి ఆత్మ అభిమానాన్ని చాటారని , రైతులు, రైతు కూలీలు, కర్షకులు, వ్యాపారస్తులు , మేధావులు వచ్చి సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పాలనలో ప్రతిపక్ష పార్టీగా రాష్ట్ర ప్రజల్లోనే ఉన్నామని అన్నారు. సభ నిర్వహణకు కృషి చేసిన స్థానిక మాజీ ఎమ్మెల్యే సతీష్ కుమార్ సహకారంతో స్వచ్ఛందంగా 1500 ఎకరాలను రైతులు సభ నిర్వహణకు అందించేందుకు కృషి చేయడం అభినందనీయమని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ చారిత్రకమైన సభ ఏర్పాటుకు ఓరుగల్లు కంచుకోట అని అందులో బిఆర్ఎస్ సభ అంటే ప్రజలు ఎప్పుడూ ముందు ఉండడం అభినందనీయమని అన్నారు. రజతోత్సవ సభను విఫలం చేయడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ,అధికారులు 15 రోజుల ముందు నుండి కుట్రలు చేయడం నీచమైన రాజకీయమని మండిపడ్డారు. ప్రజలు రజతోత్సవ సభకు ఎలాంటి ఆటంకులు లేకుండా ప్రకృతి సహకరించి సభ విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ ఏనాడు సక్రమంగా డ్యూటీ చేయని ఆర్టీఓలు రజతోత్సవ సభ రోజు చెక్ పోస్టులు పెట్టి సభను అడ్డుకునేలా ప్రజలు సభకు చేరనీయకుండా అడుగడుగునా తనిఖీలు నిర్వహించడం ప్రభుత్వానికి గులంగిరిగా పనిచేయడం చాలా దారుణం అని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పోలీసు యంత్రాంగం సైతం సభ నిర్వహణలో పటిష్టంగా నిర్వహించకపోవడం చాలా దారుణమని, సభ నిర్వహణ కొరకు వరంగల్ ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ యాజమాన్యం బస్సులు తరలించకుండా అడ్డుపడటం చరిత్ర హీనమణి అందుకు ప్రభుత్వానికి గుణపాఠం ప్రజలే చెప్తారని అన్నారు .కెసిఆర్ 10 ఏళ్ల పాలనలో ఏ రాజకీయ పార్టీ సభలు, సమావేశాలు జరిగిన ఎప్పుడు అడ్డు పడలేదని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి అడుగడుగునా బిఆర్ఎస్ సభకు అడ్డుపడటం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. నర్సంపేట నియోజకవర్గం నుండి ఏ ఒక్క స్కూల్ బస్సుల్లో ప్రజలు తరలి రావడానికి అడ్డుపడటం కాంగ్రెస్ నాయకుల కుట్రలు ప్రజాస్వామ్యహీనమని అన్నారు .అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు, ఆర్టీఓలు , పోలీస్ అధికారులు సభ నిర్వహణకు అడ్డుపడటం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో జిల్లా పోలీసు వ్యవస్థ దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు .సభ నిర్వహణకు గాను ముందస్తుగానే 2000 పోలీస్ బందోబస్తు కావాలని కోరితే కనీసం 200 మంది పోలీసులు సైతం విధులు నిర్వర్తించకపోవడం దారుణమని అన్నారు . రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే అని, పోలీస్ వ్యవస్థ పై తగిన చర్యలు తప్పవని, మాజీ ముఖ్యమంత్రి అని తెలిసి కూడా భద్రత కల్పించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారుడుతనానికి నిదర్శనమని అందుకు తగిన మూల్యం ప్రజలే గుణపాఠం చెప్తారన్నారు. సభ ఇంచార్జ్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ నిర్వహణకు ఎల్కతుర్తి గ్రామ ప్రజలు ,రైతులు స్వచ్ఛందంగా తమ వ్యవసాయ భూములను సభ నిర్వహణకు అందించడం సంతోషదాయక మంటూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ బిఆర్ఎస్ సభకు ప్రభుత్వం పర్మిషన్ ఇవ్వకుండా అనేక కుట్రలు చేయడం రాష్ట్ర చరిత్రలో చాలా దారుణమని అన్నారు. సభ నిర్వహణకు పోలీసులు డబ్బులు కట్టించుకొని బాధ్యతలు నిర్వర్తించక పోవడం సిగ్గుచేటని, పోలీసు వ్యవస్థ కాంగ్రెస్ పాలనలో గులాంగిరి చేయడం , సభకు వచ్చే ప్రజలను , నాయకులను అడుగడుగునా తనిఖీల పేరుతో అడ్డుకోవడం సరైంది కాదని , హైదరాబాద్ , నల్గొండ , ఖమ్మం , కరీంనగర్ జిల్లాల సుదూర ప్రాంతాల నుండి వచ్చే వాహనాలను తనిఖీల పేరుతో టోల్ గేట్ల పేరుతో మూసివేయడం ప్రభుత్వ దుర్మార్గపు చర్య అన్నారు. నిరుద్యోగులను అడ్డుకునేందుకు ఏడాదిన్నర కాలంలో ఏ రోజు జాబ్ మేళా నిర్వహించని నాయకులు సభ రోజే జాబ్ మేళ నిర్వహించడం ప్రభుత్వ నీచ రాజకీయానికి నిదర్శనం అని అందుకు యువత వ్యతిరేకంగా లక్షలాదిగా తరలివచ్చి సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా కేసీఆర్ ప్రజల అభిమానాన్ని అడ్డుకోలేకపోయారని అన్నారు . ఎల్కతుర్తి మండల కేంద్రంలో సభ నిర్వహణకు స్వచ్ఛందంగా రైతులు ముందుకొచ్చి సభను విజయవంతం చేసినందుకు వారికి ప్రత్యక్ష కృతజ్ఞతలు తెలుపుతూ రైతుల ఎవరి స్థలానికి వారి హద్దులను పూర్తి చేసేంత వరకు బాధ్యత తీసుకుంటామని, సభ నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ,పొరపాట్లు జరిగిన ప్రతి ఒక్కరు అన్యద భావించవద్దని తెలుపుతూ, సభ పూర్తికాకముందే మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క ప్రెస్ మీట్ నిర్వహించడం వారి దిగజారిన రాజకీయాలకు నిదర్శనం అని, రాబోయే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్పేందుకు రజతోత్సవ సభకు వచ్చిన లక్షలాది జనమే నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వాసుదేవ రెడ్డి, బాలమల్లు, ఉమ్మడి జిల్లాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.




# దామెరలో వృద్ధురాలి ఆత్మహత్య

**దామెర, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి):**



జీవితంపై విరక్తి చెంది ఓ వృద్ధురాలు ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందిన సంఘటన సోమవారం దామెర మండల కేంద్రంలో చోటుచేసుకుంది. దామెర ఎస్సై కొంక అశోక్ తెలిపిన వివరాల ప్రకారం.. దామెర మండల కేంద్రానికి చెందిన దౌడు సమ్మక్క (70) గత కొద్ది సంవత్సరాల నుంచి ఆస్తమా వ్యాధితో బాధపడుతూ చికిత్స తీసుకుంటోంది. వ్యాధి ఎంతకూ నయం కాకపోవడంతో మానసిక స్థితి సరిగా లేని కారణంగా ఆదివారం అర్ధ రాత్రి దామెరలోని ఓ వ్యవసాయ బావిలో దూకి మృతి చెందింది. ఈ మేరకు సోమవారం మృతురాలి కుమారుడు దౌడు సురేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ తెలిపారు.

## పోలీస్ కమిషనరేట్‌లో పాత వస్తువుల వేలం

**కరీంనగర్ క్రైం,ఏప్రిల్ 28,ప్రజాజ్యోతి,**

కరీంనగర్ పోలీస్ కమిషనరేట్‌లోని వివిధ విభాగాలకు చెందిన ఉపయోగించబడిన పాత వస్తువులను సోమవారం వేలం వేసినట్లు పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు,కరీంనగర్ సిటీ ట్రైనింగ్ సెంటర్‌లో ఈ వేలం ద్వారా మొత్తం రూ.4,41,100 ఆదాయం సమకూరిందని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు.వేలంలో వివిధ రకాలకు చెందిన మొత్తం 7 లాట్లను పెట్టగా వాటికి మంచి స్పందన లభించిందని పాత ఫర్నిచర్ ఇతర పనికిరాని వస్తువులను కొనుగోలు చేయడానికి పలువురు ఆసక్తి చూపారన్నారు,వేలం ప్రక్రియ పారదర్శకంగా జరిగిందని వచ్చిన ఆదాయాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం జమ చేస్తామని వెల్లడించారు. ఈ వేలం విజయవంతం కావడానికి సహకరించిన సిబ్బందిని ఆయన అభినందించారు.

## పహల్గాం మృతులకు ఘన నివాళి

**కరీంనగర్ టౌన్,ఏప్రిల్ 28,ప్రజాజ్యోతి:**

జమ్మూ కశ్మీర్‌లోని పహల్గాంలో ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ కరీంనగర్ ఉమ్మడి జిల్లా డ్రైవింగ్ స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం నిరసన వ్యక్తం చేశారు.అనంతరం కొవ్వొత్తు లతో ర్యాలీ నిర్వహించారు.ఉగ్రవాదం నశించాలి భారత్ మాతాకీ జై అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.కశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాద దాడిని యావత్ ప్రపంచం మొత్తం ముక్తకంఠంతో ఖండిస్తుందని డ్రైవింగ్ స్కూల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగరవేణి లక్ష్మణ్ అన్నారు.ఈ కార్యక్రమంలో డ్రైవింగ్ స్కూల్స్ అసోసియేషన్ సభ్యులు పత్తి శ్రీకాంత్, సత్తన్న కన్నం,శ్రీనివాస్ రాజు,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టపగలే వ్యక్తి దారుణ హత్య

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి ఏప్రిల్ 28:**



పట్టపగలే.. అదీ అంతా చూస్తుండగానే పెద్దపల్లిలో దారుణం చోటు చేసుకుంది. ఓ వ్యక్తి మరో వ్యక్తిని కిరాత కంగా పొడిచి చంపడంతో స్థానికులు భయంతో పరు గులు తీశారు. సోమవారం వ్యవసాయ మార్కెట్లో చోటు చేసుకున్న ఘటన వివరాల్లోకి వెళ్తే..పెద్దపల్లి మండలం అప్పన్నపేటకు చెందిన పొలం కుమార్ అనే యువకుడు పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్లో దారుణ హత్యకు గురయ్యాడు. ధర్మారం మండలం దొంగతుర్తికి చెందిన రైలుకుల సంతోష్(సతీష్) అనే వ్యక్తి కుమార్ను కత్తితో పొడిచి హతమార్చాడు. ఆ సమయంలో అక్కడే ఉన్న ఓ మహిళ సొమ్మసిల్లి పడిపోయింది. అయితే..ఆ మహిళ సంతోష్ భార్యగా నిర్ధారణ అయ్యింది. వివాహేతర సంబంధమే ఈ హత్యకు కారణమై ఉండొచ్చని..అందుకే భార్య కళ్ల ముందే ప్రియుడ్ని హతమార్చి ఉంటాడనిభావిస్తున్నారు. నిందితుడు సంతోష్ను పోలీసులు అక్కడికక్కడే అరెస్ట్ చేశారు. అయితే కేసు విచారణ చేపట్టిన పోలీసులు.. హత్యకు గల పూర్తి వివరాలు తెలియజేయాల్సి ఉంది.